నవతెలంగాణ
మెదక్
1
ఆదివారం | 14 జనవరి 2024 | www.navatelangana.com

ఎస్సీ వర్గీకరణ కోసం మరో పోరాటం



నవతెలంగాణ హవేలీ ఘనపూర్

ఎస్సీ వర్గీకరణ కోసం మరో పోరాటం చేయడానికి మాదిగలు సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెట్లపల్లి యాదగిరి మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ హవేలీఘనపూర్ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ, గౌరవాధ్యక్షులు సీనియర్ నాయకులు కొమ్ము శేకులు, మాదిగ ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పేట రమేష్ మదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి మలిశెట్టి రవి మాదిగ ఆధ్వర్యంలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీని మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎన్నుకున్నారు. హవేలీ ఘనపూర్ మండల నూతన అధ్యక్షులుగా సంజీవ్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శిగా శేఖర్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సంజీవ్ మాదిగ మాట్లాడుతూ జాతి కోసం జాతి హక్కుల కోసం జాతిని జాగ్రుతి చేయడం కోసం గ్రామాల వారిగా కమిటీని నిర్మాణం చేస్తానని, నా మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు.

వైభవంగా గోధాదేవి కళ్యాణం



నవతెలంగాణ - మెదక్

గోదాదేవి కళ్యాణం మెదక్ పట్టణంలోని శ్రీ బాలాజీ మందిరంలో శనివారం ఆలయ కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం అమ్మవారికి కళ్యాణంలో పాల్గొని పల్లకి ఊరేగింపు సేవాలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆవారి శేకర్, దాయర లింగం, మాజీ కౌన్సిలర్లు మెంగని విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, ఉప్పల రాజేశ్, న్యాయవాది జీవన్ రావ్, సుభాష్ చంద్రబోస్, మంగ రమేశ్ గౌడ్, బొద్దుల సంతు, పోచేందర్, గోదల క్రిష్ణ, మన్సూర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ జోగిపేట

జోగిపేట్‌లో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కల్లుగీత కార్మిక సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ అరుణ్ కుమార్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ రమేష్‌గౌడ్, కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు శంకర్‌గౌడ్, సర్పంచ్ యాదగౌడ్ శనివారం జోగిపేటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత వృత్తిని ప్రతిబింబించేలా బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిని తెలియజేసే విధంగా కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ రూపొందించడం అభినందనీయమని వారు అన్నారు, కార్యక్రమంలో సంఘం లిజిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ జిల్లా కార్యదర్శి ప్రసాద్ గౌడ్ సంఘం మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్ నాయకులు సురేందర్ గౌడ్, కుమార్ గౌడ్ అందోల్ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు శంకర్ గౌడ్ , రవి గౌడ్ శంకర్ గౌడ్ గంగన్న గౌడ్, సత్య గౌడ్ అంజాగౌడ్, యాదవ్ గౌడ్ భాను గౌడ్ అనిల్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ . ఎక్సైజ్ సిబ్బంది కిష్టయ్య ముఖ్యం ముఖీమ్, బిందు పాల్గొన్నారు.

దుండగులు బోర్ కేబుల్ చోరీ



నవతెలంగాణ-తొగుట

గుర్తు తెలియని దుండగులు బోర్ కేబుల్ చోరీకి గురైన సంఘటన మండలం లోని లింగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. శనివారం బాధిత రైతు లు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జీడిపల్లి స్వామి,నరేష్, రాజమల్లు, పడిగే నర్సింలు, చంద్రం, అమ్మోల్ల రాములు, ఆగయ్య,మరి కొంత మంది రైతులకు చెందిన కేబుల్ వైర్లు చోరీకి గురై నట్లు బాధిత రైతులు తెలిపారు. ప్రతి రోజులాగే శుక్రవారం సాయంత్రం బోరు మోటార్లు నడిచాయని అన్నారు. శనివారం ఉదయం వచ్చి చూసే సరి కి బోర్ మోటార్ కేబుల్ గుర్తు తెలియని దుండగులు దొంగిలించారని తెలిపారు. ఒక్కక్క బోరు మోటార్ కేబుల్,5 మీటర్లు,10 మీటర్లు ఇలా దాదాపు రూ.30 వేల వరకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.

టీయూఎఫ్ నియోజకవర్గ కన్వీనర్‌గా శ్రీనివాస్



నవతెలంగాణ-కోహెడ

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోకవర్గ కన్వీనర్‌గా వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన మదాసు శ్రీనివాస్‌కు నియామక పత్రాన్ని అందజేసినట్లు రాష్ట్ర కోఆర్డినేటర్ గోవిందు వెంకటేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణాలను సైతం పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని వారికి న్యాయం జరిగేందుకు ఈ కమిటీ పాటుపడుతుందన్నారు. నూతనంగా నియామకమైన మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఛైర్మెన్ చీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, కోఆర్డినేటర్ గోవిందు వెంకటేశం, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కుమారస్వామిలకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న ఉద్యమకారులకు న్యాయం జరిగేందుకు కృషి చేస్తానన్నారు.

ప్రజలకు ప్రభుత్వానికి వారధి నవ తెలంగాణ



నవ తెలంగాణ మిరు దొడ్డి

ప్రజలకు ప్రభుత్వానికి నవ తెలంగాణ దినపత్రిక వారధిగా పని చేస్తున్నదని ఎస్సై నరేష్, జర్నలిస్టు మహేష్ అన్నారు. శనివారం మిరుదొడ్డి మండలం కేంద్రంలో నవ తెలంగాణ దినపత్రిక క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ తెలంగాణ దినపత్రిక కార్మిక, కర్షక, ప్రజల పక్షాన పని చేస్తున్నదన్నారు. ప్రజా సమస్యలను వెలికి తీస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తోందన్నారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సిద్ధి భూపతి గౌడ్, నంతా బాపురెడ్డి సుకూరి లింగం తోకల నగేష్ రెడ్డి వల్లాల సత్యనారాయణ, డాక్టర్ మల్లేశం, సత్తు నరేందర్ రెడ్డి జర్నలిస్టు రాజు, వీరేశం పాల్గొన్నారు.

అన్నం పెట్టే అవకాశం రావడం అదృష్టం



నవ తెలంగాణ - సిద్దిపేట

దక్షిణ భారతం నుండి అయోధ్యలో ఒకే లంగర్‌లో అన్నం పెట్టే అవకాశం రావడం సిద్దిపేట ప్రజల అదృష్టమని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పట్టణంలోని వెంకటేశ్వర ఆలయం వద్ద అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి అయోధ్యలో అన్న ప్రసాద వితరణ కోసం సరుకులతో వెళ్లే వాహనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. సేవా సమితి అధ్యక్షులు ఉప్పల భూపతి పాల్గొన్నారు.

పురుగుల మందుతాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ -పాపన్నపేట

పాపన్నపేట మండల పరిధిలోని రాజ్య గిరిజన తండాకు చెందిన దేవసూత్ రాములు (55)పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పాపన్నపేట ఏఎస్ఐ గాలయ్య వెల్లడించారు. మండల పరిధిలోని రాజ్య గిరిజన తండాకు చెందిన రాములు కు ఇరువురు భార్యలు మొదటి భార్య సక్రుబాయ్‌తో పాటు మరొకరు ఉన్నారు. ముగ్గురు మధ్య సంసారం విషయంలో తరచూ గొడవలు జరుగుతుండేవి. అయితే ఈ నెల 12న మొదటి భార్య సక్రుబాయ్‌కి భర్త రాములుకి చిన్నపాటి గొడవ జరిగింది, దీంతో మనస్థాపానికి గురి అయిన రాములు పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించాడు. విషయం తెలుసుకున్న మొదటి భార్య సక్రుబాయ్ రాములును మెదక్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. ఈ విషయమై భార్య సక్రుబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ గాలయ్య వివరించారు.

నేడే మల్లన్న జాతర



నవతెలంగాణ-తొగుట

ఈ నెల 14న నిర్వహించనున్న సింగరాల మల్లన్న జాతరకు భక్తులు అధిక సంఖ్య హాజరై విజయవంతం చేయాలని సర్పంచ్ సిలివేరి జ్యోతి మల్లారెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ బక్క కనకయ్య కోరారు. శుక్రవారం మండలంలోని జప్తి లింగారెడ్డి పల్లి గ్రామ సమీపంలో ఉన్న ఆలయం పునర్ నిర్మాణం పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలుగా కోన సాగు తున్న మల్లన్న జాతర ఆనవాయితీగా కొనసాగు తుందన్నారు. అంతకుముందు గ్రామస్థులతో కలిసి జాతర ఏర్పాట్ల ను పరిశీలించారు.ఈ కార్య క్రమంలో పులిందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

వెంకటాపూర్‌లో ఇంటింటికి అయోధ్య అక్షింతలు



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

మండల పరిధిలోని వెంక టాపూర్ గ్రామంలో అయోధ్య అక్షింతలు ఇంటింటికి పంపిణీ చేసినట్లు సర్పంచ్ లక్ష్మి మల్ల య్య అన్నారు. ముందుగా హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వీధుల గుండా తిరుగుతూ ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంపిణీ చేశారన్నారు. ఈనెల 22 తేదీన అయోధ్యలో శ్రీరాముని ప్రతిష్ఠ ఏర్పాటు జరుగుతుంది కాబట్టి దేశవ్యాప్తంగా కన్నుల పండుగ అయోధ్య రామ మందిరం ఏర్పాటు చేస్తున్నారని ప్రతి ఇంటిలో పండుగ వాతావరణం జరగాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్ర ఎల్లం, మాజీ సర్పంచ్ ముత్యాల దేవేందర్ రెడ్డి, కనకయ్య చంద్రం, వెంకటేష్,దేవయ్య వీరేశం, పులి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీనా.. ఎంపీనా?

- జగ్గారెడ్డికి అవకాశం దక్కేనా
- సంగారెడ్డిలో ప్రొటోకాల్ వివాదం
- అధికారిక పదవి లేకుంటే ఐదేళ్లు నెట్టుకురావడం కష్టం
- సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీతో సంప్రదింపులు
- ఢిల్లీ పెద్దలకు చేరిన ఎమ్మెల్సీల ఖరారు ప్రక్రియ
- జగ్గారెడ్డి, నిర్మలారెడ్డిలో ఎవరికైనా పదవి రావొచ్చు?



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఓటమి పాలయ్యారు. రాష్ట్రంలో ప్రభుత్వమున్నప్పటికీ నియోజకవర్గంలో ప్రొటోకాల్ పదవి లేకపోవడం జగ్గారెడ్డికి ఇబ్బందులు తెచ్చిపెడుతుంది. పదవిలేని కారణంగానే జగ్గారెడ్డి నియోజకవర్గంలో తిరగట్లేదు. ఆయన స్థానంలో సతీమణి నిర్మలాజగ్గారెడ్డిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు హోదాలో అధికారిక కార్యక్రమాల్లో భాగస్వామ్యమవుతున్నారు. స్థానికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉన్నందున ఆయన్ను కాదని చట్టపరమైన పదవుల్లేని జగ్గారెడ్డినిగానీ, నిర్మలారెడ్డినిగానీ ఎంతో కాలం అధికారులు ప్రొటోకాల్ గుర్తింపు ఇవ్వలేరు. చట్టపరమైన చిక్కులు తలెత్తే అవకాశమున్నందున జగ్గారెడ్డి కుటుంబానికి ఏదో ఒక విధమైన పదవి అనివార్యమైంది. అందుకే జగ్గారెడ్డికి ఎమ్మెల్సీ అవకాశమిచ్చి మంత్రివర్గంలోకి కూడా తీసుకునే అవకాశాలున్నాయని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. జగ్గారెడ్డి మాత్రం ఎన్నికల్లో ఓడిపోయినందున తాను ఎవర్నీ పదవులివ్వాలని అడగబోనంటూ ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు రాహుల్‌గాంధీతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ఇటీవల సంప్రదింపులు చేసినందున ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారులో జగ్గారెడ్డి పేరు కూడా పరిశీలనకు వస్తుందంటున్నారు. లేనిపక్షంలో త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నుంచి పోటీ చేయించే అవకాశాలూ లేకపోలేదు.



ఎమ్మెల్సీ ఛాన్స్ దక్కేనా?

ఇప్పటికీ ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాలతో పాటు మరికొన్ని ఎమ్మెల్సీ స్థానాలకు కూడా ఎన్నికలు జరగనున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఖాళీ అయిన అన్ని స్థానాలనూ దక్కించుకనే అవకాశాలున్నాయి. అయితే ఎమ్మెల్సీ అవకాశం ఎవరికిస్తారనేది చర్చ నడుస్తోంది. పార్టీ ప్రయోజనాలతో పాటు ప్రభుత్వంలో అవసరమైన వారి పాత్రను బట్టి ఎమ్మెల్సీలను ఖరారు చేస్తారంటున్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు విషయం ఢిల్లీ పెద్దల చాంబర్‌కు చేరింది. రాష్ట్రంలో సీఎంతో పాటు ఇతర ముఖ్య నాయకుల అభిప్రాయాలతో పాటు ఢిల్లీ పెద్దల సూచనల్ని బట్టే ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వనున్నారు. పార్టీ పరిశీలిస్తున్న పేర్లలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన షబ్బీర్‌అలీతో పాటు తూర్పు జగ్గారెడ్డి, అజారొద్దీన్‌తో పాటు పార్టీ టికెట్ దక్కకపోయినా పార్టీ గెలుపు కోసం పని చేసిన అద్దంకి దయాకర్, చిన్నారెడ్డి లాంటి వాళ్లకు అవకాశం ఇవ్వాలనే సమాలోచనలు చేస్తున్నారు. జగ్గారెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకోవాలనే ఆలోచనలో కాంగ్రెస్ అధిష్టానం ఉన్నట్లుగా చెబుతున్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో కొందరికీ అవకాశం కల్పించాలి ఉంది. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలే గెలిచారు. వారిలో ఇద్దరు జూనియర్లు కావడంతో దామోదర రాజనర్సింహకు మాత్రమే మంత్రిపదవి దక్కింది. అయితే దామోదర రాజనర్సింహతో సీఎం రేవంత్‌రెడ్డికి అంత సఖ్యతలేదు. పైగా జగ్గారెడ్డితోనూ రాజనర్సింహకు సఖ్యతలేదు. దీంతో సీఎంకు దగ్గరైన జగ్గారెడ్డికి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రివర్గంలోకి తీసుకోవడం ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ ప్రభల్యాన్ని తగ్గించడమే కాకుండా రేవంత్ వర్గం బలపడే అవకాశముందంటున్నారు.

మెదక్ ఎంపీ టికెట్ పరిశీలన

ఎమ్మెల్సీ అవకాశం కల్పించడం సాధ్యపడకపోతే జగ్గారెడ్డి కుటుంబానికి మెదక్ ఎంపీ టికెట్ ఇవ్వొచ్చంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన జోష్‌లో ఉన్నందున వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఎక్కువ స్థానాలు గెలుచుకోవాలని భావిస్తుంది. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఒక్క మెదక్‌లో మాత్రమే కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలిచారు. ఆరు చోట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలిచారు. బీఆర్ఎస్‌ను ఓడించేందుకు బలమైన అభ్యర్థిని పోటీకి దించాలని కాంగ్రెస్ అధిష్టానం చూస్తుంది. గతంలో మెదక్ ఎంపీగా జగ్గారెడ్డి పోటీ చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఆయనకు సత్‌సంబంధాలున్నాయి. కాంగ్రెస్ గాలి వీస్తున్నందున జగ్గారెడ్డి లేదంటే ఆయన సతీమణీ నిర్మలారెడ్డిని ఎంపీగా పోటీ చేయించే అవకాశముందంటున్నారు. జగ్గారెడ్డి అవసరం రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డికి అవసరముందనుకుంటే ఎమ్మెల్సీ అవకాశం లేదంటే ఏదో ఒక ప్రోటోకాల్ రాష్ట్ర స్థాయి పదవి ఇస్తారు. లేదంటే జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ టీమ్‌లో జగ్గారెడ్డి పాత్ర అవసరం అనుకుంటే మెదక్ ఎంపీగా బరిలోకి దించడం ఖాయమంటున్నారు. జగ్గారెడ్డి భార్య నిర్మలారెడ్డి, కూతురు జయారెడ్డి వీరిలో ఏ ఒక్కరికైనా ప్రోటోకాల్ పదవి ఇవ్వకపోతే సంగారెడ్డిలో బీఆర్ఎస్‌ను కార్నర్ చేయడం కష్టమైన పని అని కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నాయి. ఇప్పటికే పలుమార్లు ప్రోటోకాల్ గొడవులయ్యాయి. రాబోయే ఐదేళ్ల కాలం నెట్టుకురావడం సాధ్యపడదని కాంగ్రెస్ పెద్దలకు సైతం తెయందికాదు. ఓడిపోయిన వాళ్లకు పదవులు ఇవ్వొద్దనే నిర్ణయానికి కట్టుబడి ఉండాల్సి వస్తే జగ్గారెడ్డి కుటుంబంలో సతీమణీ నిర్మలారెడ్డి డీసీసీ అధక్షురాలుగా ఉన్నందున ఆమెకైనా పదవి ఇవ్వక తప్పదంటున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలి

జిల్లా అదన కలెక్టర్ గరిమా అగర్వాల్



నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలని జిల్లా అదన కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారుల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రెండు శాఖలు సంపూర్ణ సహకారంతో పని చేయాలని ఆదేశించారు. ప్రతినెలా 5వ తేదీన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు శాఖల అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించుకొని గర్భిణులకు అందుతున్న సేవలను పరిశీలించుకోవాలన్నారు. ప్రతి గర్భిణికి మ్యాచింగ్ బ్యాచింగ్ జరపాలని ఆదేశించారు. జనవరి నుంచి గర్భిణులు, 12 వారాలలోపు గర్భిణుల నమోదు 100 శాతం నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. సిజేరియన్ సెక్షన్లను తగ్గించాలని ఆదేశించారు. ఈ నెలలో అన్ని పాఠశాలల్లో పిల్లలకు హిమోగ్లోబిన్ టెస్టులు నిర్వహించాలన్నారు. తీవ్ర రక్తహీనతతో బాధపడే పిల్లల్ని ఆస్పత్రికి తరలించాలని ఆదేశించారు. ప్రతి బుధవారం మెడికల్ ఆఫీసర్ తమ పరిధిలోని ఎస్‌యూఎం, ఎంయూఎం పిల్లలను సందర్శించి సలహాలు, చికిత్స అందజేయాలని సూచించారు. ఈ నెల నుండి ప్రతివారం పీహెచ్‌సీ పరిధిలో రివ్యూ జరుపుకోవాలని, పక్షానికి ఒకసారి సమన్వయ సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తానని ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళిక చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్,ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ రజిని, డాక్టర్ విజయ రాణి ,డాక్టర్ వినోద్ బాబ్జి, డాక్టర్ శ్రీకాంత్ ,డాక్టర్ ప్రవీణ్, ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిడిపివోలు అంగన్వాడి సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

టోర్నమెంట్ చివరి రోజు ప్రముఖుల రాక



నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ పట్టణం భాగారెడ్డి మినీ స్టేడియంలో వారం రోజులుగా జరుగుతున్న ఖీజార్ యాఫై నిర్వహిస్తున్న టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీమిండియా మాజీ ఆటగాళ్లు సురేష్ రెహనా, మునాస్ పటేల్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎంపీ బీ బీ పటిల్, ఎమ్మెల్యేలు మాణిక్యరావు, చింత ప్రభాకర్, మాజీ చైర్మన్ శివకుమార్ హాజరవుతున్నట్లు టోర్నమెంట్ అధికార ప్రతినిధి రాములు నేత తెలిపారు. శనివారం టోర్నమెంట్ ఆహ్వాన కమిటీ సభ్యులు జహంగీర్, మోతి రాం, యునుస్, అబిద్ యాఫాయిలు విలేకర్లతో మాట్లాడారు. జహీరాబాద్ చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో ఖీజర్‌యాఫై గోల్డ్ కప్ అందరి సహకారంతో దిగ్విజయంగా సాగుతోందన్నారు. ఈ నెల 14న ఫైనల్ పోటీల్లో ఇద్దరు మాజీ ఇండియా ఆటగాళ్లు ముఖ్య అతిథులుగా హాజరు అవుతున్నందున క్రీడా అభిమానులు పెద్దఎత్తున హాజరై ఫైనల్ పోటీలను వీక్షించి ముఖ్య అతిథులను చూసే భాగ్యం కల్పించిన యువ నాయకులు ఖాజర్ యాఫైని అభినందిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇలాంటి టోర్నీలు మరిన్ని నిర్వహించి స్థానిక ఆటగాళ్లకు జాతీయస్థాయిలో ఆడే అవకాశం కల్పించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి మోతీరం రాథోడ్ మాట్లాడుతూ ఖీజర్ యాఫై గోల్డ్ కప్‌లో కులమతాలకతీతంగా ఆటగాళ్లు పాల్గొంటున్నారని తెలిపారు. టోర్నీ ఆహ్వాన కమిటీ ఉపాధ్యక్షుడు జహంగీర్ ఖురేషి మాట్లాడుతూ జహీరాబాద్ చరిత్రలో ఎన్నో టోర్నీలో నిర్వహించినా ఇలాంటి టోర్నీ జరిగిన దాఖలు లేవన్నారు. ఉత్తర భారతదేశం, దక్షిణాది రాష్ట్రాలు, ఈశాన్య, తూర్పు ఇండియా నుంచి ఐపీఎల్, కార్పోరేట్, రంజీ ట్రాఫీ, రాష్ట్ర స్థాయి, అండర్.19, అండర్ 23 వంటి ఆటగాళ్లు జహీరాబాద్ బాగారెడ్డి క్రీడా మైదానంలో వచ్చి ఆడటం తమ ప్రాంతం అదృష్టమన్నారు. ఇందుకు ఖీజర్‌యాఫైకి కృతజ్ఞతలు తెలిపారు. విజయ్‌రాథోడ్ మాట్లాడుతూ నేటి ఫైనల్ పోటీలకు ఇద్దరు మాజీ ఇండియా స్టార్ ఆటగాళ్లు, పెద్ద సెలెబ్రెటీలు వస్తున్నందున క్రీడా అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను తిలకించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యూనిస్ అలీ, అబ్దుల్లా, విజయ్ రాథోడ్, అబిద్ యఫై, అదిల్ యఫై, మొహమ్మద్ ఫసి, ప్రముఖ వ్యాఖ్యాత అబ్దుల్లా సిద్దిఖీ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు అవినీతికి పాల్పడితే చర్యలు



నవ తెలంగాణ కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయ ఉద్యోగులు అవినీతికి పాల్పడితే ఉద్యోగం నుండి తొలగిస్తామని మాజీ ఎమ్మెల్యే జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి హెచ్చరించారు. మల్లికార్జునస్వామి ఆలయంలో శనివారం పాలకమండలి సమావేశం నిర్వహించారు. కొమురవెల్లి మల్లికార్జునస్వామి టెంపుల్‌లో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షములో దేవాలయ పునఃరుద్ధరణ కమిటీ చైర్మెన్ లక్ష్మారెడ్డి అధ్యక్షత పలు అంశాలపై ప్రతిపాదనలు, తీర్మానాలు చేశారు. మల్లన్న ఆలయంలో డోనార్స్ స్కీం క్రింద 100 గదుల ధర్మశాల నిర్మాణం నిమిత్తం ప్రతిపాదనలు పంపాలని, దేవాలయ, జాతర ప్రదేశములలో (7) సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం నిమిత్తం ప్రతిపాదనలు పంపాలని తీర్మానం చేశారు. ఒగ్గు పూజారులు పట్నం వేసేటప్పుడు భక్తుల నుండి డబ్బులు వసూలు చేయవద్దని, బలవంతంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు జాతర పార్కింగ్ స్థలములో పూర్తి స్థాయి లైటింగ్ ఏర్పాటు, జాతర ప్రాంతములోని రోడ్లను ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయాలని, గదులు, దర్శనము, ప్రసాదములు, శెల్లాలు దుర్వినియోగము కాకుండా చూడాలని ఆలయ అధికారులను ఆదేశించారు. జాతర ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశములలో మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటుచేసి మొబైల్ డ్రింకింగ్ వాటర్ ఆటోలు భక్తులు బస చేసే ప్రదేశాలను అందుబాటులో ఉంచాలని తీర్మానం చేశారు. నాయిబ్రాహ్మణులు మద్యం సేవించి విధులు నిర్వహిస్తే సస్పెండ్ చేస్తామన్నారు వారికి డ్రెస్ కోడ్ అమలు చేయాలని ఆదేశించారు, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, భక్తుల వద్ద డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తే వెంటనే సస్పెండ్ చేయాలని తీర్మానం చేశారు. మహామండపములో నూతనముగా హుండీలు ఏర్పాటు, మీడియా పాయింట్ ఏర్పాటు చేయాలని, విరాళముల కోసం ఇ-హుండీలు ద్వారా స్కానర్స్ ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో 50 గదుల, 16 గదుల ధర్మశాలలను పరిశీలించారు. ఈసమావేశములో ఏఈఓలు వైరాగ్యం అంజయ్య శ్రీనివాస్, సూపర్డెంట్ నీల శేఖర్, కమిటీ సభ్యులు తాళ్లపల్లి రమేష్, చిరుమల్ల నర్సింహులు, మేడికుంట శ్రీనివాస్, పయ్యావుల ప్రవీణ్ యాదవ్, బోయిని సాయికుమార్, ముస్త్యాల దామోదర్, బచ్చలి శ్రీనివాస్, చీపురి బిక్షపతి, కాయిత మోహన్రెడ్డి, గుడ్డం వీరభద్రప్ప, పత్య శ్రీనివాస్, కామిడి రమణారెడ్డి, దేవాలయ అర్చకులు, ఒగ్గుపూజారులు, నాయిబ్రాహ్మణులు, సిబ్బంది పాల్గొన్నారు.

పతంగి మాటున ప్రమాదం

- తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలి
- ఎస్పీ బాలస్వామి



నవతెలంగాణ-మెదక్

పతంగుల మాటున ప్రమాదం ఉందని, తల్లిదండ్రులు పిల్లలు పతంగులు ఎగురవేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ బి.బాలస్వామి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి, సిబ్బంది కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇవ్వడంతో పిల్లలు సరదాగా గాలిపటం ఎగరవేస్తుంటారని, ఈ సమయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వాహనదారులు రోడ్డున వెళ్తున్న సమయంలో అడ్డుగా మాంజాలను గమనిస్తే మంచిదని తెలిపారు. పతంగులు ఎగరేసే సమయంలో చిన్నారులు గాయాల బారిన పడుతున్నారని తెలిపారు. చెట్లకొమ్మలు, కరెంట్ స్తంభాలకు చిక్కుకున్న గాలిపటాలతో ప్రమాదాలకు కారణమవుతున్నాయని తెలిపారు. తెగిన గాలి పటాలను పట్టుకునే ప్రయత్నంలో చిన్నారులు ప్రమాదాలకు గురవుతున్నారని, ఒక్కోసారి విద్యుత్ తీగలకు తగిలిన వాటిని తీసుకునేందుకు చిన్నారులు ప్రయత్నిస్తూ ప్రమాదాల బారినపడుతున్నారని తెలిపారు. భవనాల మీద నుంచి, సగం నిర్మించిన గోడల మీద నుంచి పతంగులు ఎగురవేసే ప్రయత్నం చేయరాదన్నారు. ఒక చేతిలో మాంజా మరో చేతిలో పతంగిని నియంత్రిస్తూ ఆకాశం వైపు చూస్తూ.. ఎక్కడ ఎగురవేస్తున్నామనే విషయాన్ని సైతం మర్చిపోయి ప్రమాదాల బారిన పడుతుంటారని తెలిపారు. గాలిపటాలు ఎగురవేసే సమయంలో పిల్లల వెంటే పెద్దలు ఉండాలని, పట్టణాల్లో గాలి పటాలు ఎగురవేసేందుకు ఆరుబయలు ప్రదేశాలు అందుబాటులో లేకపోవడంతో గల్లీల్లో, భవంతులపైన ఎగురవేస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. విద్యుత్తు తీగలకు దూరంగా ఎగురవేయడం ఉత్తమమని సూచించారు. అవగాహన లేకపోవడం, అజాగ్రత్త వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.

హౌసింగ్ బోర్డు యువత ఆదర్శం

మాజీ కౌన్సిలర్ తిమ్మన్నగారి అనిల్ కుమార్
హెచ్ పిఎల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం




నవతెలంగాణ - మెదక్

హౌసింగ్ బోర్డు యువత అందరికి ఆదర్శమని హరితమిత్ర అవార్డు గ్రహీత, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ తిమ్మన్నగారి అనిల్ కుమార్ అన్నారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో హౌసింగ్ బోర్డు ప్రీమియర్ లీగ్ సీజన్-3ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ఐక్యతతో ఉండి హౌసింగ్ బోర్డు అభివృద్ధికి పాటుపడుదామన్నారు. క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడం కోసం ప్రీమియం లీగ్ లాంటి టౌర్నమెంట్స్ ప్రతియేటా మూడుసార్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. పెద్ద ఎత్తున యువత ఉన్న హౌసింగ్ బోర్డులో సేవా కార్యక్రమాలతో పాటు అభివృద్ధి విషయంలోనూ యువత ముందుంటారని కొనియాడారు. వార్డుల్లో అన్ని పండుగలను ఎంతో ఆనందోత్సావాల మధ్య కులమతాలకతీతంగా జరుపుకుంటామన్నారు.

హౌసింగ్ బోర్డు ప్రీమియం లీగ్ ప్రారంభం

హౌసింగ్ బోర్డు ప్రీమియం లీగ్ సీజన్ -3ని అనిల్ కుమార్ టాస్ వేసి అట్టహాసంగా ప్రారంభించారు. గోచార్జర్స్-అర్స్టెండ్ ఈగల్స్ మధ్య మొదటి మ్యాచ్ లో బ్యాటింగ్ ప్రారంభించిన గో ఛార్జర్స్ నిర్ణిత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 110 పరుగులు చేసింది.111పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన అర్స్టెండ్ ఈగల్స్ 9.3 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని చేధించి విజయం సాధించింది. మొత్తం ఆరు జట్లు టోర్ని లో పాల్గొంటుండగా మూడురోజుల పాటు క్రికెట్ పోటీలు కొనసాగుతాయని తెలిపారు. చివరి రోజు ట్రోఫి ప్రధానోత్సవానికి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్యఅతిథిగా పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తారని తెలిపారు.

గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



నవతెలంగాణ-తొగుట

కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్దిపొందేందుకు బ్యాంకు ఖాతాల ద్వారా ఆర్థిక అభివృద్ధి చేకూరు తుందని జిల్లా వికసిత్ భారత్ జిల్లా కోఆర్డినేటర్ విభీషణ్ రెడ్డి, సర్పంచ్ కుంభం శారదా రఘోత్తమ్ రెడ్డి,మెట్టు వరలక్ష్మి స్వామి, బొడ్డు నర్సింలు తెలి పారు.శనివారం మండల కేంద్రంలో వికాసత్ భార త్ సంకల్ప యాత్ర నిర్వహించారు.ఈ కార్య క్రమా నికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల కోసం బ్యాంకు ఖాతా తీసుకోవడం ఎంతో అవసరం అన్నారు.బ్యాంకుల వల్ల ఉప యోగాలు,ఖాతాను ఎలా వాడాలి,కుటుంబ బడ్జెట్,వ్యక్తి బడ్జెట్,బ్యాంక్ ఖాతా రకాల గురించి వివరిం చారు. ఈ -కె వైసి, నామినీ ప్రాముఖ్యత,భీమా రకా లు,పీఎం ఎసిబివై (ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన)పిఎంజెజె బివై (ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన) ఏపీవై (అటల్ పెన్షన్ యోజన) ఎస్ఎస్వై (సురక్ష సమృద్ధి బీమా యోజన) ఉజ్వల,ఆయుష్మాన భారత్, విష్వకర్మా యొజన పలు మొదలగు భీమా రకాలు,రుణాలు, రైతులు పంట రుణాలు,ముద్రా రుణాలు,వ్యక్తిగత రుణాలు,డిజిటల్ లావాదేవీలు,రూపాయి ఎటిఎం కార్డ్ యుటిలిటీస్ గురించి చర్చించి నట్లు తెలిపారు.వాటా,అంబుడస్మెన్ ప్రాముఖ్య త "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా"ఆర్థిక అక్షరాస్యత శిబిరం యొక్క ప్రాముఖ్యత మొదలైన వాటి గురించి వివరించి నట్లు చెప్పారు.ఈ కార్యక్ర మంలో ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ ఫణి సార్,వైద్య అధికారి రాదకిషన్,ఆయుష్ డాక్టర్ సుభాషిని, హెల్త్ సూపర్వైజర్ శ్యామల,ఏఈఓ రాజేష్,పంచా యితీ కార్యదర్శి శ్యామల,ఉపసర్పంచ్ బాలరాజ్, వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, తొగుట సిఎఫ్ఎలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీల అమలలో నిర్లక్ష్యం



నవ తెలంగాణ మిరు దొడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని టీఆర్ఎస్ జిల్లా నాయకులు భూపతి గౌడ్ అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ అమలు చేసిన అభివృద్ధి పను లను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయడం సిగ్గుచేటన్నారు. చెక్ డాం నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తే నిలిపి వేయడం సరికాదన్నారు. ప్రభుత్వాలు మారితే నిధులు ఎందుకు నిలిపివేస్తారని ప్రశ్నించారు. మల్లన్నసాగర్ ద్వారా ప్రతి పంటకు నీరు అందించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. టిఆర్ఎస్ నాయకులు మల్లన్న సత్యనారాయణ, నంట బాపురెడ్డి సాయికుమార్ మల్లేశం లింగం తదితరులు పాల్గొన్నారు

కార్మికుడి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-తొగుట

సఫాయి కార్మికుని కుటుంబాన్ని గ్రామ పంచాయతీ కార్మికులు పరామర్శించారు. శనివారం వెంకట్రావు గ్రామానికి చెందిన సపాయి కార్మికుడు ఈదుగళ్ల భిక్షపతి గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ పంచాయతీ కార్మికులు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఆర్థిక సహాయం అందించారు. అనంతరం గ్రామ పంచా యతీ కార్మికుల మండల అధ్యక్షుడు మస్కూరి శంకర్ మాట్లాడుతూ ఈ దుగళ్ల భిక్షపతి అందరి తో కలివిడిగా ఉండేవారని గుర్తు చేశారు.తోటి కార్మికుడు మృతి చెందడం బాధాకరం అన్నారు. అనంతరం అంత్యక్రియల్లో కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇంటింటికి శ్రీరాముని అక్షింతలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో శనివారం ఇంటింటికి శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేశామని సర్పంచ్ జెల్లా రజిత లక్ష్మణ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అయోధ్యలో నిర్మించిన రామమందిరం ఈనెల 22న ప్రారంభోత్సవం జరుగుతున్న సందర్భంగా దేశంలోని ప్రజలంతా శ్రీరాముని అక్షింతలు స్వీకరించి హిందూ ధర్మాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెల్లా రజిత లక్ష్మణ్ గౌడ్, ఉప సర్పంచ్ నర్సింలు, వార్డ్ మెంబర్ బాలరాజ్, యాడారం నారాగౌడ్, పున్నబోయిన ప్రవీణ్, కరుణాకర్, స్వామి గౌడ్, రంజిత్ గౌడ్, సతీష్, కమ్మరి నాగరాజు, అంజా గౌడ్ పాల్గొన్నారు.

22న అయోధ్య శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠ



నవ తెలంగాణ మిరు దొడ్డి

జనవరి 22న అయోధ్య శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ చేస్తున్న నేపథ్యంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ఆధ్వర్యంలో పూజచేసిన అయోధ్య అక్షింతలు శనివారం మిరుదొడ్డి మండలం ఆరెపల్లెకు కు చేరుకున్నాయి. గ్రామస్తులు భక్తి భావముతో భజన కీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ శ్రీ ఆంజనేయ స్వామి మందిరం వరకు ఊరేగించారు. అనంతరం ఇంటింటికి అక్షింతలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు రాజు, రాములు, శివకుమార్, కృష్ణ, నర్సింగరావు, యాదవ్ రావు, భజన మండలి కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దత్తగిరిని సందర్శించిన కామారెడ్డి ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఝరాసంగం

జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లుతున్న బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమాన్ని బీజేపీ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి శనివారం సందర్శించారు. ఆశ్రమంలోని జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ దత్తాత్రేయ, పంచ వృక్షాలను సందర్శించి మొక్కులు చెల్లించు కున్నారు. వారికి ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వర స్వామి పూలమాల శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఆయన వెంట బీజేపీ నాయకులు మల్లికార్జున్, హరీష్ పాటిల్, వెంకటేశం కోట, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా స్థానిక నాయకులు ఆయన్ను ఘనంగా సన్మానించారు.

ప్రతిభ పాఠశాలలో కైట్ ఫెస్టివల్



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలోని ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్‌లో ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం కైట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు. సంక్రాంతి పండుగ సంబురాల్లో భాగంగా కైట్ ఫెస్టివల్, రంగోలి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పండుగలు సంస్కృతీ, సంప్రదాయం, సంతోషాలకు నిలయాలన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. కైట్ ఫెస్టివల్, రంగోలి పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారిని ప్రశంసించారు. అంతకుముందు కార్యక్రమంలో ఇటు కైట్ ఫెస్టివల్ అటు రంగోలి కాంపిటీషన్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ విద్యానికేతన్ ఉపాధ్యాయ, విద్యార్థి బృందం పాల్గొన్నారు.

జాతీయస్థాయి డ్రాయింగ్ పోటీల్లో సంగారెడ్డికి చెందిన ఆధ్యకు గోల్డ్‌మెడల్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణానికి చెందిన ఒకటో తరగతి విద్యార్థిని ఆధ్యశ్రీ జాతీయస్థాయి డ్రాయింగ్ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించింది. సంయుక్త పాఠశాల్లో ఒకటో తరగతి చదువుతున్న ఆధ్య శ్రీ.. జాతీయ స్థాయి ఆర్ట్ పోటీల్లో పాల్గొంది. డ్రాయిం గ్‌లో 4వ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. కాగా ఆధ్య శ్రీ గోల్డ్‌మెడల్ సాధించడం జిల్లాకు, రాష్ట్రానికే గర్వణీయమని పలువురు అభినందించారు.

ప్రభుత్వాసుపత్రి నుంచి వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ-సంగారెడ్డి



ఫిట్స్‌తో ప్రభుత్వాస్పత్రిలో అడ్మిట్ అయిన ఓ వ్యక్తి.. టాయిలెట్‌కు వెళ్లి వస్తానని చెప్పి అదృశ్యమయ్యాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో జరిగింది. సంగారెడ్డి టౌన్ ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం.. గుమ్మడిదల మండలం అన్నారం గ్రామానికి చెందిన తలరి సాయి కుమార్‌కు ఈనెల 10న ఫిట్స్ రావడంతో ప్రభుత్వాస్పత్రిలో అడ్మిట్ చేశారు. అయితే చికిత్స పొందుతున్న అతడు.. శనివారం ఉదయం 5.00 గంటలకు టాయిలెట్‌కు వెళ్లివస్తానని చెప్పి బయటికెళ్లి తిరిగిరాలేదు.అతని కుటుంబ సభ్యులు ఆసుపత్రి మొత్తం, చుట్టుపక్క ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దాంతో అతడి సోదరి భాగ్యలక్ష్మి సంగారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఎవరికైనా ఆచూకీ తెలిస్తే.. సంగారెడ్డి పోలీస్ స్టేషన్‌కు 08455-276333, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌కు 8712656718 ద్వారా సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.

పటాన్‌చెరు సీఐ లాలు నాయక్ పై సస్పెన్షన్ వేటు

ఇన్‌చార్జ్ సీఐగా క్రైమ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి..

మిస్సింగ్ కేసులో నిర్లక్ష్యం వహించారని ఆరోపణ



సీఐ లాల్‌నాయక్

నవతెలంగాణ-పటాన్‌చెరు

మిస్సింగ్ కేసులో నిర్లక్ష్యం వహించారనే ఆరోపణతో పటాన్‌చెరు సీఐ లాలు నాయక్ పై జిల్లా ఎస్పీ రూపేష్ కుమార్ సస్పెన్షన్ వేటు వేశారు. డిసెంబర్ 22న అమీన్పూర్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు అయిన వ్యక్తి.. అదే నెల 24వ తేదీ రాత్రి పటాన్‌చెరు పట్టణంలోని సాకి చెరువు కట్ట పై తీవ్ర గాయాలతో పడి ఉండగా స్థానికుల సమాచారంతో పోలీసులు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే మిస్సింగ్ కేస్ పై సమాచారం ఇచ్చినా.. పటాన్‌చెరు పోలీసులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ మృతుని కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దాంతో సీఐ లాల్ నాయక్ పై సస్పెన్షన్ వేటు వేశారు. ఇంఛార్జి సీఐగా పటాన్‌చెరు క్రైమ్ శ్రీనివాస్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు.

సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం

నవతెలంగాణ-పటాన్‌చెరు



సంక్రాంతి పండుగను పురస్క రించుకొని ప్రజలు సొంత ఊళ్ళకు వెళ్తుండడంతో.. ఇదే అదనుగా దొంగలు చేతివాటం చూపుతారని, ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పటాన్‌చెరు ఇన్‌ఛార్జి సీఐ శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా దొంగతనాల నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. రాత్రి వేళల్లో ప్రతీ కాలనీలో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఊరెల్లే ప్రజలు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. విలువైన వస్తువులను బంగారం ఇంట్లో పెట్టుకోవద్దని.. బ్యాంక్ లాకర్ గాని వెంట తీసుకువెళ్లాలని సూచించారు. కాలనీల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే.. వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. ఊరికి వెళ్ళేటప్పుడు సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

జోగిపేట ఎక్సైజ్ సీఐ సుబ్రహ్మణ్యం

నవతెలంగాణ-జోగిపేట

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని జోగిపేట ఎక్సైజ్ సర్కిల్ సీఐ ఎం.సుబ్రహ్మణ్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే సర్కిల్ పరిధిలో దాదాపు 150 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. అనుమతులు లేకుండా బెల్టు షాపులు నిర్వహించినా, ప్రోత్సహించినా రూ.2 లక్షల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. పరిమితికి మించి వైన్‌షాపులో మద్యం విక్రయిస్తే వారిపై కూడా చర్యలు తీసుకుని.. మద్యంను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

ముమ్మరంగా దరఖాస్తుల నమోదు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలో ప్రజా పాలన ద్వారా అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు ఆన్‌లైన్ చేసే ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. మండలంలోని 37 గ్రామ పంచాయతీలలో 14,103 దరఖాస్తులు అందగా.. ఇప్పటికే ఆన్‌లైన్ ప్రక్రియ చివరి దశకు చేరుకున్నట్టు మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో వెంకట్రెడ్డి తెలిపారు. కాగా ఈ ఆన్‌లైన్ ప్రక్రియను డీఎల్పీఓ రాఘవరావు, ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-వట్‌పల్లి

లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మేల్విన్ జోష్ జన్మదినన్ని పురస్కరిం చుకుని మండల కేంద్రంలో వట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మెన్ శంకర్, రీజినల్ సెక్రటరీ డిగంబర్, జోన్ చైర్మెన్ పెద్దన్న, వట్‌పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు విద్యాసాగర్, సెక్రటరీ కిషన్ రావు, వైస్ ప్రెసిడెంట్ మోహినుద్దీన్, క్లబ్ సభ్యులు సుదర్శన్, దిగంబర్రావు, వెంకట్రావు, మైపాల్ రెడ్డి, మహమ్మద్ అలీ మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామ మందిర అక్షింతలు పంపిణీ



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండల కేంద్రంలో శనివారం అయోధ్య రామ మందిర అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ నరసింహారెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షులు పడమటి లక్ష్మారెడ్డి, గ్రామ నాయకులు, రామ భక్తుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో రామనామ స్మరణతో ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేశారు. మహిళలు, ప్రజలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలుకుతూ అక్షంతలను స్వీకరించారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, వివిధ పార్టీ నాయకులు, రామభక్తులు, గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహపూర్వక వాతావరణం

- రుద్రారం ప్రీమియర్ లీగ్ పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే క్రీడా పోటీల ద్వారా స్నేహపూరిత వాతావరణం వెల్లివిరిస్తుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన రుద్రారం ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ పోటీలను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నియోజకవర్గం వ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహించడంతో పాటు క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీటీసీలు మన్నే రాజు, హరిప్రసాద్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాండు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గీతం స్కాలర్ వసుధకు పీహెచ్‌డీ

నవతెలంగాణ-పటాన్‌చెరు



హైదరాబాద్ (తెలంగాణ)లోని ఐటీ సంస్థల్లో సంస్థ యొక్క సుస్థిరతపై పర్యావరణ హిత మానవ వనరుల నిర్వ హణ (జీహెచ్ఎ ర్ఎం) అభ్యాసాల ప్రభావంపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించిన హైదరాబాద్, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లోని మేనేజ్మెంట్ విభాగం పరిశోధక విద్యార్థి కె.వసుధను డాక్టరేట్ వరించింది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్‌లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.పార్వతి శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. పర్యావరణ హిత హెచ్ఆర్ఎమ్ సంస్థలలోని మానవ వనరుల నిర్వహణ పద్ధతులలో పర్యావరణ సుస్థిరత సూత్రాల ఏకీకరణ, కార్బన్ ఉనికిని గణనీయంగా తగ్గించడానికి, శక్తివంతమైన, సమర్థమైన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగాన్ని ప్రోత్రహించడానికి, కార్యాలయంలో పర్యా వరణ బాధ్యత సంస్కృతిని పెంపొందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందన్నారు. వాతావరణ మార్పులను పరిష్కరించడానికి, ఆర్థిక-సామాజిక, పర్యావరణ అభివృద్ధికి దోహదపడే విశ్వ ప్రయత్నాలకు అనుగుణంగా ఐటీ సంస్థలలో పర్యావరణ హిత హెచ్ఆర్ఎం పద్ధతులను అనులు చేయడం ద్వారా చేకూరే సానుకూల ప్రభావాన్ని వసుధ పరిశోధన స్పష్టీకరించిందని ఆమె వివరించారు. వసుధ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్‌డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు ఈ సందర్భంగా ఆమెను అభినందించారు.

అసైన్డ్ భూముల్లో క్రషర్లు..

- అధికారులు చర్యలు తీసుకోవాలని రైతుల నిరసన



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మాదారం గ్రామపంచాయతీ మంత్రికుంట నుంచి కాజీపల్లి వెళ్లే మార్గంలో అసైన్డ్ భూముల్లో అక్రమంగా క్రషర్లు వెలిశాయని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాదారం కలాలి రాజు గౌడ్ ఆధ్వర్యంలో పలువురు రైతులు శనివారం నిరసన చేపట్టారు. మాదారం మంత్రికుంట, కాజీపల్లి సరిహద్దు ప్రాంతాలకు చెందిన చెందిన సర్వే నెంబర్ 210, 145, 144 తదితర అసైన్డ్ భూముల్లో క్రషర్లు నిర్వహిం చడంతో సమీప ప్రాంతంలోని రైతాంగానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రషర్ల కారణంగా వస్తున్న దుమ్ము ధూళితో మంత్రికుంట నుంచి కాజీపల్లి వెళ్లే మార్గంలో వెళ్లే వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. అంతేకాకుండా ప్రజలకు శ్వాసపరమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయని.. పర్యావరణానికి కూడా తీవ్రమైన చేటు జరుగుతున్నదని కళాలి రాజు గౌడ్ క్రషర్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కలాలి రాజు గౌడ్, కృష్ణ, నరసింహ, రాకేష్, ఆంజనేయులు, సంతోష్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-జోగిపేట

లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జన్మదినం సందర్భంగా.. జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యుడు డాక్టర్ జగదీశ్వర్ ఆర్థిక సహకారంతో శనివారం జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు , పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జోగిపేట ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమేష్, జిల్లా లయన్స్ క్లబ్ సెక్రెటరీ డాక్టర్ అనంత రెడ్డిలు ప్రారంభించారు. సుమారుగా 300 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్ పర్సన్ ఆకుల. రాంబాబు, మాజీ జోన్ చైర్మెన్ ముద్దాయిపేట విజయ్ కుమార్ ,క్లబ్ సెక్రెటరీ అల్లే శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు రాజు, మాజీ సెక్రెటరీ పి.సంతోష్ కుమార్, సభ్యులు డాక్టర్ జాన్‌పాల్, గడ్డమీది..సంతోష్, మల్లేశం, ఆసుపత్రి కాంట్రాక్టర్ నరేష్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, పాల్గొన్నారు.

తెగిపడిన విద్యుత్ వైర్లు.. ఎండుతున్న పొలాలు

- నాలుగురోజుల నుంచి కరెంటు లేకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన
- వెంటనే మరమ్మతు చేయాలి
- రైతు సంఘం జిల్లా నాయకులు శ్రీనివాస్



నవతెలంగాణ-ఝరాసంగం

నాలుగు రోజుల క్రితం ఈదులపల్లి గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్ వైర్లు తెగిపోవడంతో కరెంటు బంద్ అయింది. నాటి నుంచి మరమ్మతులు చేపట్టక పోవడంతో.. ఓ పక్క గ్రామంలో మంచినీటి కొరత, మరో పక్క రైతులు పొలాలు ఎండిపోతున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి.. కరెంటును పునరుద్ధరించా లని రైతు సంఘం జిల్లా నాయకులు బి.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వైర్లు తెగిపడిన స్థలం దగ్గర రైతులతో కలిసి రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైర్లు తెగిపో యి నాలుగు రోజులవుతున్నా.. మరమ్మతులు చేయకపో వడం సరికాదన్నారు. సంబంధిత రైతులు ఎన్నిసార్లు విన్నవించినా కరెంటు అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి మరమ్మతు చేసి రైతులకు కరెంటు అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఈ విషయమై విద్యుత్ ఏఈని వివరణ కోరగా.. రాత్రి వేళల్లో ఎవరో గుర్తు తెలియని వారు వైర్లను తెంచి ఉంటారన్నారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామన్నారు. వైర్లను తెంచిన వారి కోసం ఆరా తీస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అశోక్,, శేఖర్, పాండు, జనార్ధన్, ఫారుక్, అంజన్న, మైబు తదితరులు రైతులు పాల్గొన్నారు.

చర్చి కూల్చివేత కారకులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్‌లో నిర్మాణంలో ఉన్న చర్చిని అధికారులపై ఒత్తిడి తెచ్చి రవీందర్‌రెడ్డి కావాలనే కూల్చి వేయించాడని.. అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హన్మంతు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తుల సహాయ సహకారాలతో చర్చి నిర్మాణం చేస్తుంటే.. బీజేపీకి చెందిన రవిందర్‌రెడ్డి రూ.2 లక్షలు డిమాండ్ చేశాడని ఆరోపించారు. డబ్బులు ఇవ్వక పోవడంతో హెచ్ఎండీఏ అధికారులకు సమాచారం ఇచ్చి.. వారి పై ఒత్తిడి తెచ్చి చర్చిని కూల్చివేయించాడన్నారు. రవీందర్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని.. ఈ విషయమై జిల్లా ఎస్పీకి, కలెక్టర్‌కు సైతం పిర్యాదు చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సంజీవ మాదిగ, బొల్లారం బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేతరి శంకర్ మాదిగ, బీఆర్ఎస్ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేతరి రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నేడు బొల్లారానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు..

చర్చి కూల్చివేసి, మాదిగలను ఇబ్బందులకు గురి చేసున్నారన్న విషయాన్ని పరిశీలించడానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ నేడు(ఆదివారం) రానున్నారని హన్మంతు మాదిగ తెలిపారు.

భేల్ పద్మశాలి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-రామచంద్రాపురం

బీహెచ్ఈఎల్ పద్మశాలీ వెల్ఫేర్ అసోసియేషన్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌నుఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరులోని ఆయన నివాసంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పద్మశాలీ కుల బాంధవుల అభివృద్ధికి ఎల్లప్పుడూ తాను వెన్నంటే ఉంటానన్నారు. నూతన సంవత్సరం మొత్తం అందరికీ సుఖ శాంతులు, ఆయురారోగ్యాలు, లాభాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భేల్ పద్మశాలి సంఘం అధ్యక్షులు భూస రమేష్, ప్రధాన కార్యదర్శి చెరుపల్లి వీణ నారాయణ, చీఫ్ పాట్రన్ చెరుపల్లి సోమదాసు, ముఖ్య సలహాదారులు తుమ్మ చిరంజీవులు, కార్యనిర్వాహక అధ్యక్షులు కైరం కొండ మధుసూదన్, ఉపాధ్యక్షులు నరాల రవికుమార్, శ్రీహరి, గోపా యాదగిరిరావు, పండరీనాథ్, తౌడ గోపాల్, కార్యనిర్వాహక కార్యదర్శులు నాగరాజు, లక్ష్మీపతి, ఉమా శంకర్, శ్రీను, ముత్తంగి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు సావిత్రిబాయి ఫూలే కృషి అభినందనీయం



నవతెలంగాణ-జహీరాబాద్

మహిళా సాధికారత కోసం సావిత్రిబాయి ఫూలే చేసిన కృషి ఎంతో అభినందనీయమైందని ప్రగతి నరసింహం మహిళా వైద్య నిపుణురాలు డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి, సామాజిక ఉద్యమ నేత్రి సావిత్రిబాయి ఫూలే 193వ జయంతి కార్యక్రమాలను అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి ఫూలే జీవిత విశేషాలు, ఉద్యమ ఘట్టాలు, సాహిత్య పోరాటం, బాలిక విద్యా వ్యాప్తికి విశేషంగా కృషి చేశారని వక్తలు కొనియాడారు. విశిష్ట అతిథులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ సీతారామరాజు, శివ బాబు, ఝరాసంగం మండల విద్యాధికారి శ్రీనివాస్ పాల్గొని.. మాతా సావిత్రిబాయి ఫూలే జీవితం ఆదర్శంగా తీసుకొని నేటి యువత సామాజిక ఉద్యమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహనీయుల చరిత్రలను పరిచయం చేస్తున్న అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను అభినందించారు. ఈ సందర్భంగా విశ్రాంత మరియు సీనియర్ పది మంది మహిళా ఉపాధ్యాయులు గతంలో చేసిన సేవా కార్యక్రమాలను, విద్య బోధ నలను గుర్తించి ఘనంగా సన్మానించారు. 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. దళిత సాహిత్యం అధ్యయనం, పఠనం నైపుణ్యాం పెంపొందించేందుకు .శ్రీనివాస్ అంబేద్కర్ లైబ్రరి కొరకు పుస్తకాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపకులు మొగులయ్య గౌతం, రామచందర్ భీం వంశీ, డిగ్రీ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ అశోక్, అంబేద్కర్ స్టడీ సర్కిల్ అధ్యక్షులు డి.శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి రవికాంత్, కోశాధికారి కే. బిచ్చయ్య, ఉపాధ్యక్షులు కే.వెంకయ్య, కార్యవర్గ సభ్యులు, సమత సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

'పాత పంటల జాతర'కు ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రతీయేడు మాదిరిగా ఈ సంవత్సరం కూడా పాత పంటల జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు డీడీఎస్ జాయింట్ డైరెక్టర్ అన్నారు. స్థానిక డీడీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గతంలో డైరెక్టర్‌గా ఉన్న సతీష్ గత 24 ఏండ్లుగా చేపడుతున్న పాత పంటల జాతంను ఈ సంవత్సరం కూడా మొగుడంపల్లి మండలంలోని జాడి మల్కాపూర్ గ్రామం నుండి 14వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం 24 గ్రామాల్లో ఈ జాతర కొనసాగుతుందన్నారు. పాత పంటల జాతరలో సుమారు 60 రకాల విత్తనాలను.. వాటి యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ జాతర నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు మాణిక్యం, నరసమ్మ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రత్యూష ప్రవీణ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

- 400 మంది మహిళలకు చీరలు పంపిణీ సిద్ధి వినాయక కమిటీ సభ్యులు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైఎస్సార్ కాలనీకి చెందిన సిద్ధివినాయక కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి కోడలు ప్రత్యూష ప్రవీణ్‌రెడ్డి జన్మదినాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని 400 మంది మహిళలకు కమిటీ సొంత నిధులతో చీరలు పంపిణీ చేశారు. మహిళలు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొని ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానికులు నాయకులను ఘనంగా సన్మానించారు. తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడానికి విచ్చేసిన మహిళలకు, అలాగే తమ సొంత నిధులతో మహిళలకు చీరలు పంపిణీ చేసిన సిద్ధి వినాయక కమిటీ సభ్యులకు ప్రత్యూషరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి కుటుంబ సభ్యులు, వైయస్సార్ కాలనీ మహిళలు, సిద్ధివినాయక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడారంగంలో ఖీజర్ యాపై నూతన అధ్యాయనం



నవతెలంగాణ-జహీరాబాద్

క్రీడారంగంలో ఖీజర్ యాపై నూతన అధ్యాయాన్ని సృష్టిస్తున్నాడని ప్రముఖ వ్యాపారవేత్త, వస్త్ర వ్యాపార సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి వీరేశం గుప్తా అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని భాగారెడ్డి స్టేడియంలో ఖిజర్‌యాపై గోల్డ్ కప్ టోర్నీలో భాగంగా శనివారం ఏడో రోజు రెండు సెమి ఫైనల్ మ్యాచులు చాలా హోరా హోరీగా సాగాయి. మొదటి సెమీస్‌లో మ్యాచ్‌లో ముఖ్య అతిథి రాములు నేత, మోతీరం రాథోడ్ టాస్ వేసి మొదటి సెమి ఫైనల్ మ్యాచ్ ప్రారంభించారు. ధారాసింగ్ ఎలెవన్ సీసీ సంగారెడ్డి టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసి 244 సాధించింది. 245 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గ్రీన్ సిటీ అచ్చంపేట 160 పరుగులకు అలౌట్ అయింది. దాంతో ధారాసింగ్ ఎలెవన్ జట్టు 84 పరుగుల తేడాతో విజ యం సాధించి ఫైనల్లో ప్రవేశించింది. కేఎల్ శ్రీజిత్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ముఖ్య అతిథులు అబ్దుల్ సమి, అబ్దుల్ సమద్ ఉపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు. రెండో సెమి ఫైనల్ మ్యాచులో జెబి శేకపూర్ సీసీ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసి 217 పరుగులు రాబట్టి ంది. 218 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సిసిఏ హైదరా బాద్ 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 150 పరుగులే చేయడంతో.. 67 పరుగుల తేడాతో శేకపూర్ సిసి జట్టు ఘన విజయం సాధించి ఫైనల్లో ప్రవేశించింది. ఈ మ్యాచ్‌లో ఆల్ రౌండర్‌గా రాణించిన యుద్వీర్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ముఖ్య అతిథి అల్లాడి వీరేశం, మాజీ హెచ్‌సీఏ కార్యదర్శి మొహమ్మద్ ఫాహీం, సయ్యద్ మహబూబ్ అలీ నవతెలంగాణ, బీఆర్ఎస్ నాయకులు మొహమ్మద్ అబ్దుల్ రావుఫ్ చేతుల మీదుగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టోర్నీ అధికార ప్రతినిధి రాములు నేత, టోర్నీ అధికార ప్రతినిధి సయ్యద్ మహబూబ్ అలీ నవతెలంగాణ, శ్రీనివాస్ నాయక్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, వాసు నాయక్, తెలంగాణ వికలాంగ వేదిక అధ్యక్షుడు రాయికోటి నర్సింలు, ప్రముఖ వ్యాఖ్యాత అబ్దుల్లా సిద్ధిఖీ,విజయ్ రాథోడ్, మాక్సుద్ అలీ, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-గుమ్మడిదల

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని బొంతపల్లిలో సర్పంచ్ ఆలేటి నవీన శ్రీనివా స్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ సురభి నాగేందర్ గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడు తూ.. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలకు ప్రతి ఏటా ముగ్గుల పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. ఈ సంవత్సరం కూడా భారీ ఎత్తున ఏర్పాట్లు చేసి మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించిన పాలకవర్గానికి, పంచాయతీ సిబ్బందికి ధన్య వాదాలు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆలేటి సంజీవరెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు చక్రపాణి, భద్రప్ప, బిక్షపతిరెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



నవతెలంగాణ-పాపన్నపేట

మండలంలోని మిన్‌పూర్ గ్రామం లిటిల్ ఫ్లాక్ చర్చ్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మహేందర్ పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పేదలకు వృద్ధులకు, పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సమాజానికి మనం చేసే సహాయం ఎంతో తృప్తిని ఇస్తుందన్నారు. ప్రజలు సెల్ ఫోన్ వాడేవిషయంలో, నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణతో భవిష్యత్‌లో స్థిరపడాలన్నారు. అందుకోసం ప్రతిఒక్కరు లక్ష్యం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లాక్ చర్చ్ పాస్టర్ డాక్టర్ బి.దాస్, పాస్టర్ బి.దినకర్, పాస్టర్ వరప్రసాద్, గ్రామ సర్పంచ్ ఎం. లింగారెడ్డి ఎంపీటీసీ వడ్ల. కుబేరుడు పాస్టర్‌లు గ్రామ ప్రజలు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్



నవతెలంగాణ-హవేలీఘనాపూర్

ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధమైన కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు లస్కర్ శ్రీనివాస్ పరామర్శించార. శనివారం మండల పరిధిలోని రాజుపేట గ్రామానికి చెందిన బోయిని ప్రశాంత్ ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోవడంతో వారి ఇంటికి వెళ్లి పరమర్శించారు. డిప్యూటీ ఎమ్మార్వో ఆర్ఐ తీసుకువెళ్లి పంచనామ నిర్వహించారు. బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా బియ్యము, లక్కర్సు శ్రీనివాస్ రూ.1000, డిప్యూటీ ఎమ్మార్వో రూ.1000 సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌తో మాట్లాడి ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందజేస్తామన్నారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ రాములు, బీఆర్ఎస్ నాయకులు సాయ గౌడ్, యువజన సంఘ సభ్యులు అక్బర్ అలీ, బోలా శేఖర్, సత్తయ్య శీను, ప్రశాంత్, సాయిలు, బాలయ్య, నరేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

రైతులకు ఆశాజనకంగా భూగర్భ జలమట్టం

• సాగుపై రైతులకు ఆశలు







నవతెలంగాణ-గజ్వేల్

రోజురోజుకు భూగర్భ జల మట్టం పెరగడంతో రైతుల్లో సాగుపై ఆశలు పెరుగుతున్నాయి. అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల మూలంగా రైతులకు నీటి కొరత లేదని చెప్పాలి. అంతేకాకుండా భూగర్భ జలాలు గతం కంటే రెట్టింపుగా పెరిగాయి. దీంతో రబీ సాగుపై రైతులు మరింత ఆశలు పెట్టుకున్నారు. దీనికి తోడు విద్యుత్ సరఫరా ప్రధాన అంశంగా మారనున్నది. నిన్న మొన్నటి వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాగా ఉండటంతో ఎలాంటి కరెంటు కోతలు లేకుండా పంటలను సాగుకు నీరు, కరెంటు ఇచ్చి రైతులను గట్టెక్కించారు. నిరంతర విద్యుత్‌తో పాటు ప్రాజెక్టులు గోదారి జలాలు ఉండడంతో రైతులు పంటలు పుష్కలంగా పండించుకున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల నాట్లు పూర్తయినప్పటికీ మరికొన్ని చోట్ల కూలీల కొరతతో నాట్లు వెనుక పడ్డాయని తెలుస్తుంది. జనవరి రెండో వారంలోనే ఎండలు ముదురుతున్న క్రమంలో మార్చి నాటికి ఎండలు తీవ్రస్థాయికి వెళ్తే నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం వచ్చి పంట నష్టం వాటిల్లుతుందని ముందస్తుగా రైతులు నాట్లపై గత వారం రోజులుగా జోరుగా సాగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా రవి సీజన్లో 3.77 లక్ష ఎకరాలలో పంటలు సాగు కాగా, ఇందులో ప్రధానంగా ఒరిస్సాకు మూడు లక్షల 48 ఎకరాల్లో, 17 వేల ఎకరాలలో మొక్కజొన్న, 31,58 ఎకరాలలో శనిగె, 1325 ఎకరాల్లో వేరుశనగ, 7203 ఎకరాలలో పొద్దుతిరుగుడు పంటలు సాగే అవకాశం ఉంది. సిద్దిపేట జిల్లాలో సుమారు 1.60 లక్షల బోరులు వినియోగిస్తున్నట్లు సమాచారం. ఇదిలాఉండగా జిల్లా వ్యాప్తంగా రోజుకు కనీసం మూడు నుంచి నాలుగు మిలియన్ల యూనిట్లు విద్యుత్ వ్యవసాయానికి తీసుకుంటున్నట్లు సమాచారం. జిల్లాలో ప్రాజెక్టులో నీటి నిలువలు పుష్కలంగా ఉండడంతో గజ్వేల్, సిద్దిపేట, హుస్నాబాద్ చేర్యాల తదితర ప్రాంతాల్లో భూగర్భ జలాలు జలమట్టం రోజురోజుకు పెరుగుతుంది. దుబ్బాక, ములుగు, మర్కుక్, దౌల్తాబాద్ మండలాల్లో 15 మీటర్ల లోతులో నీటిమట్టాలు ఉండడం వల్ల రైతులు ఇబ్బందులకు ఎదురే అవకాశం ఉంది. మిగతా మండలాల్లో జలమట్టం పరవాలేదని అధికారులు భావిస్తున్నారు.

మండలాల వారిగా భూగర్భజలమట్టం

జిల్లాలో గజ్వేల్ 9.14, జగదేవ్పూర్ 6.79, కొండపాక 4.45, కుకునూరు పల్లి 9.55, మర్కుక్ 13.29, ములుగు 14.98, వర్గల్ 3.35, దౌల్తాబాద్ 17.79, రాయపోల్ 12.85, తొగుట 6.89, మిరుదొడ్డి 12.21, దుబ్బాక 15.31, దొమ్మాట 10.32, చేర్యాల 6.31, కొమరవెల్లి 4.47, మద్దూర్ 5.04, అక్బర్ పేట 9.38, సిద్దిపేట రూరల్ 11.29, సిద్దిపేట అర్బన్ 8.23, నంగునూరు 6.76, చిన్నకోడూరు 7.63, అక్కన్నపేట 10.45, బెజ్జంకి 5.58, హుస్నాబాద్ 4.11, కోహెడ 2.74, తదితర మండలంలో భూగర్భ జల మట్టం మీటర్లు ఉన్నట్లు సంబంధిత శాఖ అధికారులు తెలిపారు.

జిల్లాలో నీటి నిల్వలు

జిల్లాలో నీటి సామర్థ్యం టిఎంసిలో పరిశీలిస్తే మల్లన్న సాగర్ 50 ఉండగా 14 టీఎంసీలు నిల్వగా ఉంచారు. ఈ ప్రాజెక్టు కింద 1.25 లక్షల ఆయకట్టు ఉన్నది. కొండపోచమ్మ సామర్థ్యం 15 టీఎంసీలు ఉండగా 8 సిఎంసిలు ఉన్నాయి. దీని కింద 2.85 లక్షల ఎకరాలు ఉన్నది. అనంతగిరి 3.5 టీఎంసీల సామర్థ్యం ఉండగా 2.2, దీని కింద 30 వేల ఎకరాలు, రంగనాయక సాగర్ లో 3 టిఎంసి సామర్థ్యం ఉండగా 1.5 నిల్వగా ఉన్నాయి.1.10 లక్షలు ఆయకట్టు ఉన్నది. ఏది ఏమైనా వేసవి సమీపిస్తున్నందున రైతులు సాగుపై పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఆరు గ్యారెంటీలపై అవగాహన



నవతెలంగాణ-నార్సింగి

మెదక్ జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు నార్సింగి మండల గ్రామం శేరిపల్లిలో ఆరు గ్యారెంటీలపై, ప్రజా పాలనలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకం నియంత్రణపై సాంస్కృతిక సారథి కళాకారులచే ఆట, పాటల ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున ఆరు గ్యారంటీలలో భాగంగా అమలు పరిచిన, అమలు పరచబోతున్న పథకాల గురించి వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల కలిగే లాభాలు, ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి జరిగే నష్టాల గురించి ప్రజలకు తెలియపరచి, ప్రజలలో చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ ఎల్ల సిద్దులు, ఆస రామారావు, శివోల్ల కృష్ణ, బిట్ల ఎల్లయ్య, తుమ్మల ఎల్లయ్య, సందుర్ల శేఖర్, జింక దేవదాస్, టేక్మాల్ విజయలక్ష్మి, కారంగుల మాధవి,కమ్మరి నర్సయ్య, గ్రామ సర్పంచ్ చేప్యాల మల్లేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

నవతెలంగాణ-మెదక్



జిల్లా ప్రజలకు కలెక్టర్ రాజర్షి షా సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు. భోగభాగ్యాలనిచ్చే భోగి, సరదాలు పంచే సంక్రాంతి వేడుక ప్రజలందరికీ మరింత ఆనందం పంచాలని ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరంలో అన్నీ శుభాలే సమకూరాలని, అనుకున్న పనులన్నీ నెరవేరాలని, ఏడాది పొడుగునా ఇంటింటా సిరుల కాంతులు విలసిల్లాలని అభిలాషించారు.

చైనా, సింథటిక్ మాంజాల అమ్మకాల పై తనిఖీ

నవతెలంగాణ-నార్సింగి

సంక్రాంతి సందర్భంగా మండల కేంద్రంలో పతంగులు అమ్మే దుకాణాలలో రామాయంపేట రేంజ్ అటవీ అధికారి గబ్బర్ సింగ్ సిబ్బంది తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గబ్బర్ సింగ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ఆనందంగా, సరదాగా జరుపుకునే పండుగ అని, కానీ దురదష్టవశాత్తు కొన్ని కారణాల వల్ల అభిషాపంగా మారుతుందన్నారు. పతంగులు ఎగుర వేసేటప్పుడు చైనా, సింథటిక్ మాంజాలు వాడటం వల్ల పిల్లలకు, పక్షులకు, రోడ్లపై వెళ్ళే ద్విచక్ర వాహనదారులకు గాయాలు అయ్యే ప్రమాదం ఉందని, ఈ మాంజాలపై ప్రభుత్వం నిషేధం విధించిందన్నారు. చైనా, సింథటిక్ మాంజాలు అమ్మే వారికి 3 సంవత్సరాలు జైలు శిక్ష, పది వేల వరకు జరిమానా విధించడం జరుగుతుందనీ దుకాణదారులను హెచ్చరించారు.



వాటి నిషేదంపై గతంలో కూడా వ్యాపారులకు వివరించడం జరిగిందన్నారు. సంక్రాంతి సందర్భంగా పిల్లలకు ఆహ్లాదకర వాతావరణం అందివ్వడానికి, పండుగ సందర్భంగా 3 రోజుల పాటు రామాయంపేట అటవీ రేంజ్‌లోని పట్టణాలలో, గ్రామాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహి స్తామన్నారు. ప్రజలు కూడా చైనా, సింథటిక్ మంజా లను వినియోగించకూడదని కోరారు. ఈ తనిఖీ కార్యక్రమంలో రమేష్, నవీన్, సుప్రియలు పాల్గొన్నారు.

భూమిని మాకే అమ్మాలని ఒత్తిడి

• ఇండియన్ పౌల్ట్రీ ఫాం ఎండి లక్ష్మీ బంజారా ఆరోపణ

నవతెలంగాణ-కౌడిపల్లి



కొన్ని కోట్లు విలువ చేసే భూమిని తమకే అమ్మాలని ఒత్తిడి చేస్తున్నారని ఇండియన్ పౌల్ట్రీ ఫాం ఎండి లక్ష్మీ బంజారా ఆవేదన వ్యక్తం చెందారు. శనివారం నాగసన్ పల్లి శివారులోని తమ పౌల్ట్రీ ఫామ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మీ బంజారా మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి విలువైన భూమిని తమకు అమ్మలంటూ నాగాసాన్ పల్లి గ్రామ సర్పంచ్ ఎల్లం, ఉప సర్పంచ్ నరహరితో పాటు మరి కొంతమంది వేధింపులకు గురి చేస్తున్నారని అదే గ్రామ శివారులో ఉన్న భూ యజమాని లక్ష్మీ బంజారా అన్నారు. గత 22 సంవత్సరాల క్రితం భూమిని కొనుగోలు చేసిన తన భర్త లచ్చిరాం నాయక్ గత సంవత్సరం చనిపోవడంతో ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తన పౌల్ట్రీ ఫాం శివారులోని సర్వే నెంబర్ 93లో తన పేరున 82 ఎకరాలు ఉంది. ధరణి వచ్చినప్పుడు ఎకరాలు మాత్రమే ఉందన్నారు. దీంతో తన భూమిని ఆనుకుని ఉన్న ఫారెస్ట్, రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేయగా జాయింట్ సర్వే చేసి 19 ఎకరాల భూమి ఫారెస్ట్‌లో ఉందని అధికారులు లెక్క తేల్చి హద్దులు చూపించారన్నారు. హద్దుల ప్రకారం ఫెన్సింగ్ వేయగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు మరో 25 మంది కలిసి పెన్సింగ్‌ను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. గత కొంతకాలంగా ఈ భూమిని తమకు విక్రయించాలని తమను, తమ కూతురుకు తరచూ ఎవరో ఒకరు ఫోన్ చేసి వేధింపులకు, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విక్రయించకపోవడంతోనే వేధింపులు ఎక్కువయ్యాయని ఆరోపించారు. ఇదే విషయమై సర్పంచ్ ఎల్లం, ఉప సర్పంచ్ నరహరిని వివరణ కోరగా అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ సర్వే నెంబర్ 93లో పట్టాలిచ్చారని తెలిపారు. మా గ్రామ ఫారెస్ట్ కబ్జా చేశారని గ్రామస్తులమందరం ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చామని తెలిపారు. ఏడి, ఫారెస్ట్ అధికారులు సర్వే చేసేటప్పుడు గ్రామస్తులకు సమాచారం ఇవ్వకుండానే సర్వే చేసి నాగసాన్పల్లి కబ్జా చేస్తున్నారని అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు.

ఊర్లకు వెళ్లే వారు జరభద్రం

హవేలీ ఘనపూర్ ఎస్సై ఆనంద్ గౌడ్

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



సంక్రాంతి సందర్భంగా దొంగతనములు జరిగే అవకాశం ఉన్నది సొంత ఊర్లకు వెళ్లేవారు తమ విలువైన వస్తువులు తమ వెంట, బ్యాంకులలో భద్రపరుచుకోవాలని ఎస్సై ఆనంద్ గౌడ్ సూచించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండగ సందర్భంగా తమకు తెలిసిన నమ్మకమైన వారి దగ్గర వస్తువులను భద్రపరుచుకోవాలన్నారు. ఇంటికి తాళం వేస్తే ఇంట్లో విలువైన వస్తువులు ఉంచరాదని సూచించారు. ప్రయాణికులు బస్సులలో ఎక్కేటప్పుడు దిగేటప్పుడు తమ వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. కొత్తవారు అనుమానాస్పదంగా కనిపించినచో పోలీసు100కు కాల్ చేయాలని ఎస్సై ఆనంద్ గౌడ్ ప్రజలకు సూచించారు.

విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని పెద్ద చింతకుంట శివారులో ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద నర్సాపూర్ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సునీత రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బిక్షపతి చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కృపాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర యోజన కౌన్సిల్ వెంకట చారి, నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు నరేందర్ చారి, శివంపేట మండల అధ్యక్షులు అశోక్ చారి, మాజీ అధ్యక్షుడు భాస్కర్ చారి నాయకులు లింగం చారి, అంజయ్య చారి, రాములు చారి, సదానంద చారి, కార్యవర్గ సభ్యులు కాళిదాస్, సతీష్ చారి, దయానంద చారి, ప్రవీణ్ చారి, వెంకటేష్ చారి, అనిల్ చారి, మురళీధర్ చారి, గోవిందు చారి, రామచంద్ర చారి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడి మృతి

నవతెలంగాణ-పెద్దశంకరంపేట



మండలంలోని తీర్మలాపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయలు (52) హైబిపితో శనివారం మృతి చెందారు. అయన స్థానిక బాలికల పాఠశాలలో ఉపాధ్యాయునీగా పనిచేసు న్నారు. కాగా తన నివాసంలో మధ్యాహ్నం హఠాతుగా బిపి ఎక్కువ కావడంతో కుటుంబి కులూ చికిత్స నిమ్మితం సంగారెడ్డి ఆసుపత్రి కి తరలించారు. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. అయన మృతి పట్ల మండలంలోని పలు ఉపాధ్యాయ సంఘాలు సంతాపం తెలిపారు.

అయోధ్య శ్రీరాముని అక్షింతలు వితరణ

• గ్రామ సర్పంచ్ శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో అక్షింతల వితరణ

నవతెలంగాణ-వెల్దుర్తి

అయోధ్య శ్రీరాముని అక్షింతలు గడపగడపకు వితరణ జరగడం పూర్వ జన్మ సుకృతమని సర్పంచ్ మట్టెల శంకర్ యాదవ్ అన్నారు. శనివారం మాసాయిపేట మండలం బొమ్మరం గ్రామంలో అయోధ్య రాముని అక్షింతలు వితరణ కార్యక్రమాన్ని శ్రీరాముని భక్తులు, గ్రామస్తులతో కలిసి ఆంజనేయుని గుడి వద్ద పూజారి మంత్రోత్సవాల మధ్య సర్పంచ్ శంకర్ యాదవ్ ఉపసర్పంచ్, గ్రామస్తులతో కలిసి నిర్వహించారు. అక్షింతలు గడపగడపకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువుల చిరకాల కోరిక రామ జన్మభూమి అయోధ్యలో రాముని ఆలయ ప్రారంభోత్సవం కావడం సంతోషకరమన్నారు. అయోధ్య రాముని అక్షింతలు ప్రతి ఇంటికి అందడం అదృష్టమన్నారు. ఈ నెల 22న అయోధ్యలో రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా ఆరోజు ప్రతి ఒక్కరు తమ తమ ఇంటిలో 5 దీపాలు వెలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీల ఏర్పాటు అభినందనీయం

• ఎమ్మెల్యే సునీత రెడ్డి





నవతెలంగాణ-నర్సాపూర్

మహిళలను ప్రోత్సహించే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10, 11 వార్డుల మహిళలకు సంక్రాంతి పండగను పురస్కరించుకొని బీఆర్ఎస్ నాయకులు రింగుల ప్రసాద్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా ఈ ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీత రెడ్డి పాల్గొని ముగ్గులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను గౌరవించే విధంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు. సంక్రాంతి పండుగ మహిళలకు ఎంతో ప్రాముఖ్యతను కలిగిస్తుందన్నారు. ముగ్గులు వేయడం అంటే తనకు చిన్నప్పటినుంచి ఎంతో ఆసక్తి అని తను ఇష్టపడి ఇప్పటికీ ముగ్గులు వేస్తానని ఆమె గుర్తు చేశారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలైన మహిళలకు ఆమె చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్చార్జి చైర్మన్ నహిముద్దీన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, నాయకులు భోగ చంద్రశేఖర్, సత్యం గౌడ్, పంబల బిక్షపతి, జ్ఞానేశ్వర్, నాగరాజు గౌడ్, రింగుల ప్రసాద్, శ్రావణ్ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు



నవతెలంగాణ-సిద్దిపేట

సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణ 41వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ సాయన్నగారి సుందర్ శనివారం ముగ్గుల పోటీలు నిర్వహిం చారు. ఈ ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొని మాట్లాడుతూ సంక్రాంతి పండుగను అందరు సంతోషంగా జరుపుకోవాలన్నారు. అనంతరం గెలుపొందిన వారికి ఎమ్మెల్యే హరీశ్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ఎమ్మెల్యే సునీతారెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. శనివారం సుల్తానా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే సునీత రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బ్యాటింగ్ చేసి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు ఆడడం ద్వారా శరీర ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. క్రీడల ద్వారా ఒకరి మధ్య ఒకరికి స్నేహభావం కలిగి ఉంటారని అందరూ కలిసిమెలిసి క్రికెట్ టోర్నమెంటును విజయవంతం చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ నహీముద్దీన్, జడ్పిటిసి బాబ్య నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, కౌన్సిలర్ రామచందర్, నాయకులు పంబల బిక్షపతి ,భోగచంద్రశేఖర్, సత్యం గౌడ్, కుమ్మరి నాగేష్, ఆంజనేయులు గౌడ్, కృపాచారి, ఊమ్లా నాయక్, అశోక్ గౌడ్, జ్ఞానేశ్వర్, నాగరాజు గౌడ్ ఉన్నారు.

అక్షింతలతో ప్రజలను అజ్ఞాతంలోకి దించకండి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

అక్షింతలతో ప్రజలను అజ్ఞాతములకు దించకండి,, సమాజంలో అక్షరాలతో జ్ఞానం నేర్పించండి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం అన్నారు. శనివారం మండల పరిధిలోని శరణపూర్ గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అక్షరాలతో జ్ఞానం నేర్పాలని అక్షింతలతో జ్ఞానం రాదని అన్నారు. పెద్దలు మేధావులు కళాకారులు ఉపాధ్యాయులు రేపటి భవిష్యత్తు కోసం దేశం ప్రజలు గ్రామాలు అభివృద్ధి దిశగా సందేశాలు పుస్తకాలు ఉపన్యాసాలు ప్రచారాలు ద్వారా అభివృద్ధి పరచాలన్నారు. భక్తి పేర అక్షింతలు పంపిణీ చేస్తే అజ్ఞానం వైపు ఆలోచనలు ఉంటాయన్నారు. అక్షింతలతో మతం పేరున భక్తి పేరును ప్రజలను మోసం చేయకుడదన్నారు. ప్రజలకు విద్య వైద్యం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ కాసుల భీమేష్, కోరింకల కొమురయ్య, పెండ్యాల రాములు, కటిపల్లి రాజిరెడ్డి, కంసమ్మ, గంగమని, సులోచ, రసజ్ఞ ప్రియాంక, సిద్ధరాములు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
ఆదివారం 14 జనవరి 2024 www.navatelangana.com

ముర్షద్‌గడ్డ దర్గా ఉర్స్ ఉత్సవాల్లో కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

ముర్షద్ గడ్డ దర్గా ఉర్స్ ఉత్సవాల్లో సిద్దిపేట చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ ఉర్స్ ఉత్సవాలు 3 రోజుల పాటు జరుగుతాయని, మత సామరస్యానికి ప్రతీక ముస్లింలు, హిందువులు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అందరూ ఒకే చోట ఉంటు సామరస్యాన్ని చాటుతారని అన్నారు. దీనితో ఈ పీఠం సర్వ మత సమ్మేళనం లో కనిపిస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ రాష్ట్ర వైస్ చైర్మన్ కలిమోద్దీన్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి అర్షద్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు బబ్బు, జూనిద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెండో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

గాగీల్లపూర్ లో వృద్ధులకు అన్నదానం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచాలు కాల్చి.. కేక్ కట్ చేసి మాజీ ఎంపీపీ, రెండో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు దామోదర్ ను మండల కాంగ్రెస్ శ్రేణులు శాలువాలు కప్పి సత్కరించారు. అంతకుముందు గాగీల్లపూర్ గ్రామంలోని ఆశ్రమంలో వృద్ధులకు కాంగ్రెస్ శ్రేణులు అన్నదానం చేశారు. ఉప సర్పంచ్ బండి వేణు యాదవ్, మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,ఉపాధ్యక్షుడు బోనగిరి రాజేందర్,నాయకులు చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,రొడ్డ మల్లేశం, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,జెల్లా ప్రభాకర్,మంకాల బాబు, వడ్లకొండ శ్యాం తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సారొస్తారా..!

- గజ్వేల్ క్యాంపు కార్యాలయానికి వస్తారని ప్రచారం







నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ సిట్టింగ్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖరరావు గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి త్వరలో వస్తున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఉదయం ప్రధాన ఛానెళ్లలో గజ్వేల్‌లో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పూర్తిగా శుభ్రం చేసి అందులో ఉన్న ఫర్నిచర్ ఇతర సామగ్రి తదితర వాటిని ఉంచాలని ఆదేశించినట్లు సోషల్ మీడియాలో ప్రధాన ఛానల్లో ప్రసారమయ్యేది. దీంతో గజ్వేల్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సంతోషాలకు అవధులు లేవు. కెసిఆర్ సారొస్తారట అంటూ సోషల్ మీడియా మొత్తం వైరల్ చేశారు. గజ్వేల్ లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఉన్న వసతులు భద్రత కు కావలసిన అన్ని ఏర్పాట్లు గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యంలో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ కూడా ఏ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం కూడా భద్రతపరంగా లేదని చెప్పాలి. బుల్లెట్ ప్రూఫ్ తో ఈ క్యాంప్ కార్యాలయం 33 సీసీ కెమెరాలు దాదాపు ఎక్కడ చూసిన కిలోమీటర్ వరకు దీర్ఘ దృష్టి క్యాంప్ కార్యాలయం నుండి చూడవచ్చు. సకల ఏర్పాట్లతో పూర్తిచేసిన ఈ క్యాంప్ కార్యాలయానికి నిర్మాణం నుండి ఒకే ఒకసారి నిర్మాణం చివరి దశలో ఉండగా కేసీఆర్ అందులోకి అడుగుపెట్టి పరిశీలించి వెళ్లిపోయారు. ఆ తర్వాత ఒక్కసారి కూడా క్యాంప్ కార్యాలయానికి రాలేకపోయారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అధికారం కోల్పోయింది. గజ్వేల్ లో ఎమ్మెల్యే స్థానం మాత్రమే కేసీఆర్ దక్కించుకోగలిగారు. ఎన్నికల ముందు ప్రతినెల కార్యకర్తలతో అందుబాటులో ఉండాలని కెసిఆర్ మాట ఇవ్వడంతో అప్పట్లో కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు సంబూర పడ్డారు. అదే మాటతో కేసీఆర్ను భారీ మెజార్టీతో గజ్వేల్ లో గెలిపించినప్పటికీ రాష్ట్రంలో అధికారం పోయింది. ఆ తర్వాత వ్యవసాయ క్షేత్రంలో కాలుజారి పడడంతో ప్రస్తుతం హైదరాబాదులోని నంది నగర్ లో నివాసముంటున్న కేసీఆర్ ఆరోగ్యంగా కోరుకుంటున్నారు. ఈ విషయాన్ని ఇటీవల మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ ప్రకటించారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల రానున్న నేపథ్యంలో గజ్వేల్ క్యాంపు కార్యాలయంలో ఉండి ఇక్కడనుండే రాష్ట్ర రాజకీయాలను నడపాలని ఉద్దేశంతో ఉన్నట్లు రాజకీయ పరిశీలకులు అంటున్నారు. సంక్రాంతి పండుగ తర్వాత లేదా ఫిబ్రవరి మొదటి వారంలో కేసీఆర్ సార్ వస్తారని అందరూ భావిస్తున్నారు. క్యాంప్ ఆఫీసు సిద్ధం చేయాలని పార్టీ క్యాడర్ కు ఇక్కడున్న నేతలకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈనెల 19న మెదక్ పార్లమెంటు నియోజకవర్గం క్యాడర్ సమావేశం ఉన్నందున గజ్వేల్ నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని సమాచారం పంపినట్లు తెలుస్తుంది. ఈ సమావేశంలో గజ్వేల్ పర్యటన పై క్లారిటీ వచ్చే అవకాశం ఉందని స్థానిక నాయకులు అంటున్నారు.

మెదక్ పార్లమెంటే టార్గెట్

మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



నవ తెలంగాణ- గజ్వేల్

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శనివారం గజ్వేల్ మండలం దిలాల్పూర్ గ్రామంలో వెంకటేశ్వర ఆలయాన్ని ఆయన దర్శించుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ స్థానంలో గెలిచే ప్రయత్నం చేస్తామని, కాంగ్రెస్కు అనుకూలంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బలమైన అభ్యర్థిని పోటీ చేయించాలని అధిష్టానం పెద్దలు ఆలోచిస్తున్నారన్నారు. రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, గజ్వేల్ మండలం దిలాల్పూర్‌లో వెంకటేశ్వర ఆలయంలో పూజలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలు సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్దార్ ఖాన్, మొనగారి రాజు, అజ్గర్, పంజాల రాజు, రమేష్ గౌడ్ ఉన్నారు.

ఆటో డ్రైవర్లకు నెలకు రూ.15 వేల జీవనభృతి ఇవ్వాలి

- ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట

ఆటో డ్రైవర్లకు నెలకు రూ.15 వేల జీవనభృతి ఇవ్వాలని ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట ఆటో క్రెడిట్ కో ఆపరేట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్స్‌కు శనివారం ఆటల పోటీలను నిర్వహించారు. ఎమ్మెల్యే వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని, సిద్దిపేట జిల్లా ఆటో క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించడం రాష్ట్రానికి ఆదర్శమన్నారు. 1480 మంది ఆటో డ్రైవర్లు ఈ సొసైటీలో సభ్యులుగా ఉన్నారన్నారు. ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయారనీ, రాష్ట్రంలోని 6 లక్షల మంది డ్రైవర్లను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. మహిళలకు ఫ్రీ బస్ మంచి కార్యక్రమం, ఒకరికి మంచి చేయడానికి ఇంకొకరి కడుపు కొట్టొద్దనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, రాజనర్సు, సాయిరాం, సంపత్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కైట్ ఫెస్టివల్ ప్రారంభం

పతంగుల పండగ అంటే ఆనందం, ఆహ్లాదం తో పాటు సూర్యరశ్మి ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుతుందనీ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కోమటి చెరువు పై యువజన విభాగం, విద్యార్థి విభాగం, యూత్ విభాగం ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పతంగుల కి దారం ఆధారం అయితే పిల్లలకు తల్లిదండ్రులు ఆధారమని, సిద్దిపేటలో మూడు రోజుల పాటు కన్నుల పండుగగా పతంగుల పండగ జరుగుతుందనీ అన్నారు. సంక్రాంతి పండుగలో తయారుచేసే బెల్లం, నువ్వుల గింజలతో లడ్డులు తయారు చేయబడతాయనీ, ఈ మిశ్రమంతో శరీరాన్ని వేడి చేస్తుందని నమ్ముతామని, కాబట్టి సంవత్సరంలో ఈ అత్యంత శీతల సమయానికి నువ్వుల ముద్దలను తింటామన్నారు. యువత పతంగి పండగ లో ఉత్సాహం గా పాల్గొనాలనీ, యువత ప్రతి అంశం లో స్ఫూర్తి గా నిలవాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజనర్సు, రెడ్డి ప్రభాకర్ రెడ్డి, సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దర్గా ఉర్స్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే

పట్టణం లోని దర్గా లో ఉర్సు ఉత్సవాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దల ఆశీస్సులు తీసుకున్నారు.

కొండపోచమ్మ ఆలయం వద్ద పటిష్ట బందోబస్తు



నవతెలంగాణ జగదేవపూర్

కొండపోచమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు మూడు నెలల పాటు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా గజ్వేల్ ఎసిపి రమేష్, గజ్వేల్ రూరల్ సీఐ జానకిరామ్ రెడ్డి, జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ కలిసి తీగుల్ నర్సాపూర్ సర్పంచ్ రజిత రమేష్, టెంపుల్ ఈఓ మోహన్‌రెడ్డి, కార్యదర్శి ప్రశాంత్‌తో కలిసి టెంపుల్ ఆవరణలో గల పార్కింగ్ ప్రదేశాలు సందర్శించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి రమేష్, మాట్లాడుతూ అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని పోలీస్ అధికారులకు టెంపుల్ ఎండోమెంట్ అధికారులకు సిబ్బందికి స్థానిక ప్రజాప్రతినిధులకు తెలిపారు. ఈ నెల 22 నుంచి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం, ఆదివారం, సోమవారం, మూడు రోజులు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు పోలీసు వారి సూచనలు సలహాలు పాటించి వాహనాలను పార్కింగ్ ప్రదేశంలో పార్కు చేయాలని టెంపుల్ ఎదురుగా మెయిన్ రోడ్డు పై వాహనాలు పార్కు చేయవద్దని సూచించారు. భక్తులకు, ఇతర వాహనాలకు ఇబ్బంది కలగకుండా వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది వెంకట్ రెడ్డి, కనకయ్య, అర్చక బృందం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు స్వామి,ఉప సర్పంచ్ సురేందర్ రెడ్డి, నాయకులు , వార్డ్ నసభ్యులు తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయి క్రీడలకు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ మద్దూరు

జాతీయస్థాయి హ్యాండ్ బాల్ క్రీడలకు మద్దూరు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న కె.వికాస్ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ 17 సంవత్సరాల హ్యాండ్ బాల్ పోటీల్లో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జనవరి 1-3న జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమమైన ప్రతిభను కనపరిచి ఉమ్మడి మెదక్ జిల్లా నాలుగో స్థానానికి రావడానికి ముఖ్య పాత్ర పోషించిన వికాస్‌ను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గుమ్మడి రాజు వెంకన్న అభినందించారు. జనవరి 16-20 ఉత్తర ప్రదేశ్ జరుగుతున్న జాతీయస్థాయిలో కూడా మంచి ప్రతిభను చాటి జాతీయ స్థాయిలో మద్దూరు మోడల్ స్కూలుకు పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల పీడి దామెర ప్రేమ్ కుమార్, జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ రామేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో 17 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ విజయం ఖాయం



నవతెలంగాణ - సిద్దిపేట

రాయబోయే లోక్‌సభ ఎన్నికల్లో 17 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని టీపీసీసీ సభ్యులు దరిపల్లి చంద్రం, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కో-ఆర్డినేటర్ దాసరి రాజు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 17కు 17 స్థానాలు గెలుచుకుంటుందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు సమష్టిగా పని చేసి పార్టీ గెలవడాని కృషి చేస్తారని తెలిపారు. బి ఆర్ ఎస్ నాయకులు అధికారం లేకపోవడం తో మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని, హరీశ్‌రావు అధికారం లేకపోవడాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారాలు చేస్తూ, బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అర్హులందరికీ ఆరు గ్యారంటీలు చేరే వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేస్తారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొండలవాడి సతీష్, సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు బడికోల్ రాకేష్ యాదవ్, నాయకులు మొగిలి రాకేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



నవతెలంగాణ-చేర్యాల

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన చేర్యాల పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త దొమ్మాట గ్రామానికి చెందిన చల్ల లక్ష్మి (43) శనివారం అదే గ్రామానికి చెందిన తన దగ్గరి బంధువు అన్న అయిన కనకారెడ్డి తో కలిసి టీవీఎస్ ఎక్స్ ఎల్ ద్విచక్ర వాహనం పై చేర్యాల పట్టణానికి వచ్చి సంక్రాంతి పండుగ సరుకులను తీసుకొని తిరుగు ప్రయాణంలో చేర్యాల పట్టణ శివారులో రోడ్డు పనులు చేస్తున్న క్యాటర్ పిల్లర్ (రోడ్డు పనుల్లో భాగంగా కంకర నేర్పే వాహనం) వాహనం వెనకాలనే వీరి వాహనం నిలుపుకొని ఉన్నారు. క్యాటర్ పిల్లర్ నడుపుతున్న డ్రైవర్ అ జాగ్రత్త వల్ల వెనుకకు ఒక్క సారిగా రావడంతో మహిళపై కి దూసుకు వెళ్ళింది. దీంతో లక్ష్మీ అక్కడికక్కడే మృతి చెందగా తన అన్నకు తీవ్ర గాయాలయ్యాయి.గాయాలపాలైన వ్యక్తి ని సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనుల పరిశీలన



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ పనులను ముదిరాజ్ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి సాగర్ ముదిరాజ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

వర్గీకరణకు కేంద్రం సానుకూలం

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ మాదిగ



నవతెలంగాణ-గజ్వేల్

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధతకు కేంద్రం సానుకూలంగా ఉందని సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ మాదిగ అన్నారు. శనివారం హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగను సిద్దిపేట, గజ్వేల్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయనను కలిసిన సందర్భంలో పరిస్థితులను చర్చించినట్లు చెప్పారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధతకు ప్రస్తుతం అనుకూలమైన వాతావరణం ఉందని నిరంతరంగా అప్రమత్తంగా ఉండి చారిత్రక కర్తవ్యాలను అధినేత మందకృష్ణ మాదిగ పూర్తి చేసేందుకు సిద్ధమవుతున్నారని ఆయన పేర్కొన్నారు. దాదాపు 22 రోజులపాటు ఢిల్లీలోనే మాకం వేసి పరిస్థితిని అంచన వేసినట్లు ఆయన తెలిపారు. ఇటీవలన హైదరాబాద్కు చేరుకున్న సందర్భంలో మందకృష్ణ మాదిగను కలిసినట్లు ఆయన చెప్పారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి శేఖర్ మాదిగ, నాయకుడు ఉపేందర్, రమేష్, హరీష్, ఆదిత్య ఉన్నారు.

కాంగ్రెస్ అర్బన్ మండల మహిళా అధ్యక్షురాలిగా రూప



నవతెలంగాణ సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా సిద్దిపేట అర్బన్ మండలం బక్రీ చెప్యాల గ్రామానికి చెందిన నరాల రూప ను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి శనివారం తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన రూపా మాట్లాడుతూ భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కోసం మహిళల సభ్యత్వం కోసం కృషి చేస్తానని పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుతానని తెలిపారు. కాంగ్రెస్ గుర్తించి మహిళ మండల అధ్యక్షురాలుగా పదవి ఇచ్చినందుకు పార్టీ జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన దర్గా ఉత్సవాలు



నవతెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట ముర్షిద్ గడ్డ దర్గా ఉర్స్ ఉత్సవాలు శనివారం ఘనంగా ముగిసాయి. దర్గాలో ప్రత్యేక పూజల్కు,నాఅమృత కవాలి, అన్నదాన కార్యక్రమం ఖతమే-ఖురాన్‌తో ముగిసింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే హరీశ్ రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, నాయకులు బాబూ జాని, జావిద్, సయ్యద్‌పల్లి పీఠాధిపతి సయ్యద్ ముక్తార్ హుస్సేని , మంతూర్ పీఠాదిపతి ఏజాజ్ పటేల్, నసీం చిష్తి, గురువులు, పీఠాధిపతులు పాల్గొన్నారు.

సమీర్ అధ్వర్యంలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ 13వ వార్డ్‌లో శనివారం కౌన్సిలర్ సహానాజ్ సమీర్, సహాయ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సహానాజ్ సమీర్ మాట్లాడుతూ అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సంక్రాంతి ముగ్గుల పోటీలు ఈ సారీ కూడా పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలకు,చిన్నారులకు అభినందనలు తెలిపారు. ముగ్గులు వేయడం ఒక కళ అని మానసిక వికాసానికి ముగ్గులు దోహద పడతాయి అని అన్నారు.మొదటి బహుమతి శ్రీజ,రెండవ బహుమతి సాధన,పూజ.మూడవ బహుమతి భవానీ,చందన.అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కంసోలేషన్ బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో పురోహితులు శ్యామ్ ప్రసాద్ శర్మ, శ్రీనివాస్, సింది రమేష్, అభిలాష్, రాజు జమీల్, వేణు, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

గోధా రంగనాథ స్వామి దేవాలయంలో వంటేరు పూజలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలంలోని దిలాల్పూర్ గ్రామంలో లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రీ గోధా రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకమైన పూజలు చేసి ఒంటేరు ప్రతాప్‌రెడ్డి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి రఘుపతి రెడ్డి, సంతోష్ రెడ్డి, లచ్చిరెడ్డి రాజేశం తదితరులున్నారు.